# ఏదిసత్యం? ఏదసత్యం?

'మురారి'



నిండా పాతికేళ్ళులేని పోలమ్మకు. దిగులంటే ఎరగని పోలమ్మకు. బ్రతుకే దిగులైంది. చిక్కులేని వక్షముంది. పీడలేని మోడైంది. దినమే యుగమైంది.

పోలమ్మ భర్త తిరపతి చదువుకున్నవాడుగాదు. ఒళ్ళొంచి పనిచేస్తాడు. చిన్నతనంలో సరిగా బడికి పోలేదు. చదువబ్బలేదు. ఇప్పుడు చదువు లేకపోయినా బ్రతకొచ్చని, బ్రతుకుతున్న వాళ్ళంతా చదువుకున్నవాళ్ళు మాత్రమేగాదని, తనకు తాను సమర్థించుకొని తృప్తిపడేవాడు. కండలుతిరిగిన శరీరం. ఉక్కులాంటి మనిషి. వొళ్ళు దాచుకొనేవాడుగాదు. చెమటదీసి పారేసి జీవిస్తున్నారు. గోతాలమిల్లులో కూలీగా, గోదాన్లో బారు మిషనుకేసేవాడు. గోతాలకట్టలు లారీకెత్తేవాడు. దుమ్ముకొట్టుకొని పనిజేసేవాడు తిరపతి.

మిల్లునుండి యింటికొచ్చేసరికి పోలమ్మ వేణ్ణీళ్ళు పెట్టేది. కమ్మని మాంసం కూరజేసి వేడన్నం పెట్టేది. పోలమ్మ నవ్వును నంజుకొని తింటు గుడిసెలోనే స్వర్గసుఖాన్ని కొల్లగా అనుభవించేవాడు. తాగుబోతుగాడు. జూదాకోరుగాడు. తనేమో తన పనేమోతప్ప ఎవరిపూసూ అతనికి పట్టేదికాదు తిరపతికి అప్పుడప్పుడూ రొంపవచ్చేది. జలుబు చేసినప్పుడల్లా కోడి చారు త్రాగేవాడు. మందు త్రాగేవాడుగాడు. రొంప కొన్నాళ్ళకు రోగంగా మారింది.

అనుకోకుండా ఆదేమిల్లు మూతపడ్డది. మిల్లు కూలీలకూ, యజమానికీ మధ్య కూలీరేట్లదగ్గర కొంత వ్యవహారం చెడ్డది. "పెరిగే రేట్లతోపాటు కూలిరేటుగూడా పెంచమని"- కూలీలు. అలా పెంచనని మొండికెత్తిన యజమానిమధ్య రాజీ కుదరక. సమ్మెచేశారు కూలీలు. మిల్లు మూసుకున్నాడు యజమాని - సమ్మె సాగుతూవుంది.

తిరపతికి కూలీలేదు. కూటికి గింజల్లేవు. ఒక్క తిరపతికేగాదు. కూలీలందరి పరిస్థితి అంతే. కాని తిరపతికి రొంప బాగా పట్టుకుంది. రొంపలో జ్వరం అంకించుకుంది. జ్వరానికి దగ్గుకూడా తోడైంది.

ఏవో నాటుమందు తీసుకున్నాడుగాని నయంగాలేదు - ఎక్కువేఐంది.

ఇరుగు పొరుగు వాళ్ళంతాజేరి యిక గవర్నమెంటు ఆస్పత్రిదప్ప గత్యంతరం లేదన్నారు. రిక్షా పిలిచి పోలమ్మను. తిరపతిని హాస్పటల్కు పంపారు. తిరపతిని పోలమ్మ పక్కనే కూచోబెట్టి చీటికోసం క్యూలో నుంచుంది. తనకంటే వెనకొచ్చిన వాళ్ళంతా ముందుగా చీటీ తీసుకోటం చూసింది పోలమ్మ. ఆ కిటుకేమిటో తెలియని పోలమ్మకు పదకొండుగంటలకు గాని డాక్టరుగారి దర్శనం గాలేదు.

తిరపతిని దగ్గరకు పిలిచిన డాక్టరు యక్ష ప్రశ్నలు అడిగి మర్నాటికి వాయిదా వేశాడు. మర్నాడు పోలమ్మ తిరపతిని తీసుకొని వెళ్ళింది. గుండె పరీక్షజేసి, రక్త పరీక్ష చూసి. కళ్ళె పరీక్షించి. యక్సరే కూడా పరికించి, చివరకు 'క్షయ' అని నిర్మొగమాటంగా చెప్పాడు డాక్టర్. రోగం యింకా ప్రమాదస్థితికి చేరలేదని మంగళగిరిలో ఖాళీలు లేవని, మదనపల్లి పోతే మంచిదని సలహా కూడా యిచ్చారు. "ఈ రోజుల్లో క్షయను గురించి బాధపడే పనిలేదు. మంచి మందు, విశ్రాంతి, పుష్టికరమైన ఆహారం, అందుకు సరిపడ డబ్బుంటే క్షయ మనిషిని చంపదు" అని ధైర్యం గూడా చెప్పాడు. ఆ మాటలు వింటున్న తిరపతికి గుండె చెరువైపోయింది. "ఆ డబ్బేవుంటే ఈ గవర్నమెంటు హాస్పటలుకు ఎందుకొస్తాము" అనుకున్నది పోలమ్మ మనసులోనే. తిరపతి ఏమనుకున్నాడో గాని, తట్టి లేపితేగాని ఈ లోకంలోకి రాలేదు.

సైటికొచ్చి యిద్దరూ రిక్షాలో కూర్చున్నారు. గతుకుల్లో రిక్షా కుదుపులేస్తూ బరువుగా తిరపతి ఆలోచనలా నడుస్తున్నది రిక్షా.

"పోలీ, సమ్మె జరుగుతూనే వుందా?" అన్నాడు నీరసంగా.

"అది అంతంత త్వరగాన ఆగుద్దా" అని పెదవిరిచింది పోలమ్మ. డబ్బులేంది నయంగాదని, కోర్కెలు తీరంది సమ్మె ఆగదని, సమ్మె ఆగంది మిల్లు తెరవరని, మిల్లు తెరవకపోతే తనకు తిండికే బాధని, యిక తాను బ్రతికేదే లేదని" లోలోపల గొణుక్కుంటున్న తిరపతి నుద్దేశించి.

"ఎందుకు భయపడతావు. నా పొగాక్కుంపెనీలో చీటి అమ్మి నీ జబ్బు నయంజేయిస్తా దిగులు పడొద్దు" అని తల నిమిరింది ఆప్యాయం తిరపతి కంటివెంట కారే కన్నీళ్ళు తుడుస్తూ.

తిరపతి, పోలమ్మ యిల్లు చేరారు. యింట్లో పగలే చీకటిగా వుంది. చుట్టుపక్కల వారంతా జేరి పిర్యాదపడ్డన్నారు. "ఎంత అన్యాయం జరిగిందీ" అని కొందరు కళ్ళ నీళ్ళు కుక్కుకున్నారు.

ఆ యిళ్ళచుట్టూ వాళ్ళందరూ చేరి అతికష్టం మీద పాతిక రూపాయలు చందాచేసి ఇచ్చారు.

అని చాలవని మార్వాడీ వద్ద వంద రూపాయలు అప్పించాడు పేశ్రీ రాములు. వడ్డీ ఎంతన్నాగాని సమయానికి ఆదుకున్నందుకు నిజంగానే సంతోషించాడు తిరపతి. మంగళగిరి వైద్యాస్పత్రికి చేరారు. హాస్పటల్‌లో ఖాళీలేదు. పరీక్షించిన డాక్టరు "మంచిస్థాయి పోళ్ళే వుంది మందు తీసుకోండి" అన్నారు. గత్యంతరం లేక వాళ్ళ పరిస్థితి గమనించి "ఇంకా పళ్ళు, రొట్టె, పాలు, విశ్రాంతి అవసరము" అని నొక్కి చెప్పారు డాక్టరు. ఓ సత్రంలో గది తీసుకొని మందులు వేయిస్తూ పదిహేను రోజులు గడవకముందే డబ్బూ మిగలేదు జబ్బూ తగ్గలేదు. పోలమ్మ పుట్టింటికి కబురుచేసింది తన పరిస్థితి. ఇంటినుండి బంధువులొచ్చేలోపలే తిరపతి ఈ లోకాన్నొదిలి పోయాడు. పొంగొచ్చే పుట్టెడు దుఃఖాన్ని పొట్టలో దాచుకొని చెట్టంత తిరపతిని మట్టి చేసింతర్వాత గుంటూరు చేరింది పోలమ్మ - అద్దెయింట్లోకి. ఆ యింట్లో మిగిలింది నూనెలేని దీపం. మూడు నెలల యింటి అద్దెబాకీ, నులకమంచం, మార్వాడీ అప్పు - మందులకోసం యిదివరకే తాకట్టుపెట్టిన చెంబూ గిండీ మొదలైన పాత్రలు తెచ్చుకోలేం [illegible] ఆలోచనలో పడ్డది పోలమ్మ.

దిగుల్లో మునిగిన పోలమ్మను అందరు ఊరడించారు. "పోయినవాడు పోయాడు ఊరుకో" అన్నారు. "వచ్చినోళ్ళతోపాటు మనమూ చస్తామా" అని సముదాయించారు యింకొందరు. "గుండె నిబ్బరంగా వుండాలిగాని దిగులుపడి ఏం చేస్తాం" అని రకరకాల ఓదార్చారు ఆ పరిస్థితిని గమనించి పల్కరించిన వాళ్ళందరూ.

మూడో నెల్లోనే కన్నవారు తీసుకెళ్ళారు. పోలమ్మ కన్నవాళ్లు ఏమంత వున్నవాళ్లు గాకపోవటంతో వారంరోజులు వుంచుకొని, పైన గుడ్డలు పెట్టి పంపారు. కన్నవారికి పోలమ్మ బాధ తెలియకపోలేదు. కన్నవారికేముందో పోలమ్మకు తెలియంది కాదు. ఈ రోజుల్లో ఎవర్ని ఎవరు ఎంతకాలం మోయగలరు? "ఎవరి బ్రతుకు వాళ్ళదే"నని ఎరిగిన పోలమ్మ గుంటూరు చేరింది.

పిడతలేని పోలమ్మకు తోడు కరువైన పోలమ్మకు కూడు గూడా సరిగా లేని పోలమ్మకు నిండు నెలలొచ్చినై. తిరపతి పోయేటప్పటికే ఆరోనెలొచ్చింది. దిగులు కూడు తింటూ పోలమ్మ పాలిపోయింది. నీరసించింది. ఒకనాటి సాయంత్రం ఓ అమ్మ సాయంతో గవర్నమెంటు ఆసుపత్రికి నెప్పులు పడుతూ పోయింది. రాత్రి పదింటికి హాస్పటల్లో ప్రవేశించింది. గదిలోకి తీసుకెళ్ళి పరీక్ష చేసి నర్సు "దొంగ నొప్పులు, కాన్పుకు యింకా వారం రోజులు గడువుంది" అంది. గవర్నమెంటు నర్సమ్మ ఎన్నో కాన్పులుచేసిన నర్సమ్మ, ఎంతో అనుభవమున్నదని చెప్పుకునే నరసమ్మ.

ముందు చెప్పుకొందామనుకున్న డాక్టరు, నరసమ్మ సలహాతో "ఈ మందులాగి యింటికి వెళ్ళి తరువాత రావచ్చు" అని చెప్పారు. నొప్పులతో మెలికలు తిరిగిపోతున్న పోలమ్మ నిలబడలేకపోయింది. వెంటొచ్చినామె సాయంతో "ఒంటేలుకు" అని దొడ్లోకెళ్ళింది. ఆ దొడ్లోనే ఆపాటినే అన్నట్టే కన్నది పోలమ్మ. "ఎవరో నొప్పులు పడటం చూడిందేమోగాని నరసమ్మ కేంతెలుసు? ఎన్నడన్నా నొప్పులు పడ్డదా?" అన్నది ఒక గొంతు పోలమ్మ కన్నదివిని. పీక్కొడిన పోలమ్మ మగతగా పడిపోయింది. "రక్తం తక్కువగా వుండటంచేత నీరసంగా వుందిగాని నష్టం లేదు" అన్నది నరసమ్మ. మంచం లేదని ఆ వార్డులో వరండాలో ఒక పరుపేసి పడుకోబెట్టారు. ఏదో మందు గొంతులో పోసి.

పోలమ్మ దొడ్లోకి పోయిన సమయంలోనే ఒక చిన్న కారు వొచ్చి ఆగింది. ఆ కార్లోనుండి నొప్పులు పడే స్త్రీని ముగ్గురి సాయంతో వరండాలోకి తీసుకవచ్చారు. ఆ వచ్చిన వారు ప్రత్యేక (స్పెషల్) మైన గది కావాలంటే "అది ఖాళీగా లేదు" అని ఆ వున్న ఒక్క మంచం ఆమెకు కేటాయించారు. అందువల్ల పోలమ్మను క్రింద పడుకోబెట్టారు." పోలమ్మ ముందొచ్చినా మంచం చూపలేక తరువాతవొచ్చిన శ్రీమంతులకు మంచం చూపామ్" డాక్టరు కొంచం బాధ పడ్డాడుగూడా. కాని వాళ్ళ స్థాయి అది. వాళ్ళడిగిన స్పెషల్‌వార్డు ఖాళీలేదు. "పే పీ రెమ్మని" సరిపెట్టుకొన్నారు డాక్టరు.

పోలమ్మ మగతలోనే వుంది. వెంటవొచ్చినామెను "వెళ్ళిపో" అన్నారు. ఆమె వెళ్ళింది. బిడ్డనుగూడా ఆమె ప్రక్కనే పడుకోబెట్టి, ఏదో యింజక్షను పోలమ్మకిచ్చి పోయింది నరసమ్మ. పోలమ్మకింకా స్పృహ రాలేదు.

ఆ వార్డులో అరడజను మంచాలున్నవి. అన్ని మంచాల నిండా బాలింతలున్నారని వేరే చెప్పాల్సిన పనిలేదు. అందుకే పోలమ్మను క్రింద పడుకోబెట్టారు.

రాత్రి ఎనిమిదైతేనే వార్డులో యితరులెవ్వరినీ వుండనీయరు. బైటికి పంపేస్తారు. "బాలింతల్ని బాగా చూట్టానికే మేమిక్కడున్నాం మీరంతా వుంటే వాళ్ళకింత విశ్రాంతి ఎట్లా సాధ్యం?" అంటారు. అందులో నిజమెంతో, అబద్ధమెంతో, స్వార్థమెంతో, పరార్థమెంతో తియ్యగానవ్వే నరసమ్మకే తెలియాలి. అక్కడున్న డాక్టర్లకే తెలియాలి.

ఆ రాత్రి డ్యూటీకి వచ్చింది విజయం. ఆమె చాలా రోజులనుండి అక్కడే స్టాఫ్ నర్సుగా పని చేస్తున్నది. తలాయిస్తున్నదిగూడా. ఆమెకు హాస్పటల్లోవున్న, అందమైన, వయసులోవున్న డాక్టర్లందరితో ఎన్నో రకాల పరిచయాలున్నవి. ఆమె అందరితో చాలా సోషల్‌గా వుంటుంది. ఆమె అవసరమైతే పెద్దపెద్ద డాక్టర్లనే చిరునవ్వుతో పడగొట్టించగలదు. ఎవరికి కానిపనైనా "డ్యూటీ" చేయగల సమర్థురాలు. ఆమె హృదయం చాలా విశాలమైనది, కళ్ళు, ఛాతీగూడా విశాలమైనవే. ఆమె నవ్వితే తియ్యగా వుంటుంది. ఆమె చూపే చల్లగా వుంటుంది. ఆమె నడిచే హంస (తెల్లని దుస్తుల్లో) లా గుంటుంది. ఆమె అందానికి తగిన గుణం, గుణానికితగ్గ వయస్సు. వయస్సుకుతగ్గ


త్వరలో!

## కాటమరాజు కథ (నాటకం)

రచన: ఆరుద్ర

ఖడ్గతిక్కన కవితిక్కనల పేర్లు ఆంధ్రదేశంలో ఆబాలగోపాలానికి తెలుసు. తియ్యటి తెలుగుతనం నిండిన మహాభారతాన్ని తెలుగువారికి అందించినది కవి తిక్కన అనీ, యాదవరాజుల పుల్లరికయ్యం ఘోరరణానికి దారితీస్తే తుదిప్రాణం పోయేవరకు రణరంగంలో నిలిచినది ఖడ్గతిక్కన అనీ ప్రసిద్ధులయారు. మహాకవి తిక్కన మహాభారత రచన అనువాదమైనా తిక్కన కాలంనాటి రాజకీయాలకు, [illegible]వాలకు ప్రతిబింబం అనిపిస్తుంది. జాతినెత్తురు వేడెక్కించటానికి ఖడ్గతిక్కన నాటి కదనవీరులగాథ కథనం చేయటం అవసరమే.

శ్రీకృష్ణుని అపరావతారమని జనులు నమ్మిన ధర్మమూర్తి కాటమరాజు కథ. ఖడ్గతిక్కన రణరంగంనించి తిరిగిరావటానికి కారణం కాటమరాజు ధర్మప్రవర్తన.

యుద్ధాన్ని మధ్యలోవదిలి శత్రువులకు వెన్నిచ్చి తిరిగి వచ్చిన వీరులకు కరిగిపోయిన పసుపు, విరిగిపోయిన పాలు అందించే పోలమ్మ, చానమ్మలాటి వీరనారీమణులున్న కాలం అది.

నాటినుండి నేటివరకు పిల్లలపాటలనుండి పరిశోధనలవరకు ఖడ్గతిక్కన మహావీరుడుగా నిలిచాడు.

ఆ గాథనే శ్రీ ఆరుద్ర విజయవంతమైన దృశ్యకావ్యంగా రచించారు.

పొంపులు. ఆ పొంపులకొకించే వారిని బుట్టకో వేసుకొని విజయం ఎన్నో "విజయాలు" సాధిస్తున్నది.

విజయం డ్యూటీలో కొచ్చిందంటే మొదట వార్డంతా చూజాచి, బాలింతలుకాని వాళ్ళందర్నీ బైటికి నెట్టేస్తుంది. ముందు ఆ పని చెయ్యంది ఏ పనికీ ఉపక్రమించదు. "ఈమె ఎందుకింత శ్రద్ధ తీసుకుంటుంది?" అని ఆమెను ఎరిగిన వాళ్ళెవరూ అనుకోరు.

ఆరోజు బాలింతలందరికీ మందివ్వటం పూర్తి కాకముందే. "విజయం" అంటూ ముస్తాబై తయారయ్యాడు డాక్టరు ఆ వార్డులోకే సన్నగానవ్వుతూ చేసేవని మానుకుని గదిలోకి పోయింది డాక్టరు గారితో. ఆ వార్డులో మూల్గేవాళ్ళెవరూ లేక పోయినా మందుకోసం ఎదురుచూచిన బాలింతలు మేల్కొని వుండలేక నిద్రపోయారు. వార్డు తెల్లని దీపాలతో వెలుగుతున్నది. ఫాన్లు తిరుగుతున్నై. వార్డంతా నిశ్శబ్దం రాజ్యంచేస్తున్నది. నర్సు గదిలో డాక్టరుతో వున్నది. అప్పటికి పన్నెండు దాటింది. బైట చీకటి, లోపలి కాంతినిజూచి ఈర్ష్యజెందుతున్నట్లు దిక్కుమొఖంవేసి లోకాన్నావరించుకుంది. అప్పటికి పోలమ్మకు కాస్త స్పృహ వచ్చినట్లుంది. కళ్ళు మెల్లగా సగం తెరిచింది పూర్తిగా తెరిచింది. తనెక్కడుందో అప్పటికర్థమైనట్లుంది. "పెద్దమ్మా" అని కేకేసింది. తనతో వచ్చిన పెద్దమ్మ యింకా అక్కడే వుండవుకొని. సమాధానంలేదు "నేను బిడ్డను గన్నాను" అనుకుంది. "ఆడో మగో" అనుకుంది మనసులోనే. ఆ బిడ్డ బ్రతికివుందో లేదో తెలియక "ఎక్కడుందో చూదాం" అని మనసులో సంబరపడింది. ప్రక్కకుతిరిగింది. చూస్తే, పొత్తిగుడ్డలుమాత్రం కనిపించాయి. "అమ్మా" అనుకొని సంతోషించింది. అంతలోనే "బిడ్డఏది" అని భయపడింది. "అమ్మో నా బిడ్డేది" అని గావుకేకేసింది. గగ్గోలు పెట్టింది. ఆమె గోల వార్డంతా ప్రతిధ్వనించింది. ఆ గోలకు కొందరు లేచారు. కొందరు అదిరిపోయారు. కొందరు గొణిగారు. కొందరి పిల్లలు గూడా "కేర్"మని ఏడ్వసాగారు. యింత జరిగినా పరవమ్మ రాలేదు.

పొకామె మంచం దిగివొచ్చి "ఏమిటమ్మా" అంది నిద్ర కళ్ళు తుడుచుకుంటూ.

"నా బిడ్డేది" అంది పోలమ్మ.

"పాపం సికిప్పటి కొచ్చిందమ్మా స్పృహ. నీకు మగపిల్లాడమ్మా బానే వున్నాడు. యిక్కడే పడుకోబెట్టాము" అని చూపింది. పక్కనే బిడ్డ లేక పోవటంతో ఆమెకుగూడా భయమేసి అటూయిటూ వెతికింది ఆ బాలింత గూడా పోలమ్మతో.

"అమ్మో! బిడ్డ ఏమైంది" అన్నది ఒకామె.

అందరూ ఎవరి బిడ్డల్ని వాళ్ళు చూచుకున్నారు. వాళ్ళ బిడ్డలు కొందరుయ్యాల్లో వున్నారు కొందరు వాళ్ళ పక్కనే వున్నారు ఎవరి బిడ్డలూ కనపడకుండా పోలేదు. పోలమ్మ బిడ్డే కనపడలేదు.

"అమ్మో తల్లికి యిప్పుడే స్పృహ వొచ్చింది యింతలో బిడ్డేమైంది" అని ముక్కుమీద వేలుంచుకుందొక బిడ్డతల్లి.

ఒకామె "ఏమండో" అని గావుకేక పెట్టింది. ఆ కేక ఆ వార్డుకే గాదు. చాలా వార్డుల్లోకి గూడా వినపడ్డది. ఇంత గందరగోళం జరిగినా గదినుండి బైటికొచ్చిన పాపాన పోలేదు విజయం.

ఇక లాభంలేదని విజయంవున్న గదివైపుకు బయల్దేరారు పోలమ్మ బిడ్డను వెదికేందుకు అంతలో గదిలోనుండి రుసరుసలాడుతూ బైటకొచ్చి "ఏంకొంప మునిగిపోయింది. ఏమిటాగోల" అంటూ రంకె వేస్తూ మూకుదూకులు దూకింది విజయం.

"ఆ నేలమీద పడుకున్న బాలింతబిడ్డ కనపడ్డం లేదు" అని ఒకామె అంది ఆ మాటకు విజయం.

"అందరిపిల్లలూ వుండగా ఆ బిడ్డే ఏమౌతుంది" అని హుంకరించింది విజయం అధికారస్వరంతో.

అంతా కలిసి పోలమ్మ పక్కవెదకసాగారు.

"ఏమైంది వెతకండి" అంది విజయం.

అందరూ తలా ఒకవైపు పోయి వెంకసాగారు. "ఎవరూ రాలేదు. వేసినతలుపులు వేసినట్టే వున్నవి. ఎవరెత్తుకపోతారు?" అనే ప్రశ్న అందర్నీ కలవరపెట్టసాగింది.

"అమ్మో యిక్కా యిక్కా" అంటూ ఒకామె గట్టిగా అరిచింది. అందరూ ఆవేపు నడిచారు. ఆ బిడ్డను ఒకకుక్క మంచమెట్లక్రింద పెట్టుకొని తింటూవుంది. ఆ కుక్క ఆమె వేసిన కేకతో పారిపోయింది. "వామ్మో ఎంత పని జరిగింది" అని గుండెలు బాదుకుంది ఒక జాలిగల బాలింత.

చూచిన వాళ్ళంతా ఆశ్చర్యపోయారు. ఈ విషయం పోలమ్మకు తెలిసి, అన్ను పట్టిపోయింది. అలాగే బిల్లిలా నేలను కరచుకొని పడివుంది.

తలుపులన్నీ వేసివుండగా ఆ కుక్క ఎలా వొచ్చింది? అది పెంపుడుకుక్క. మాంసం మరిగిన కుక్క. పొత్తిళ్ళలో బిడ్డని పొట్టన పెట్టుకున్న కుక్క. పోలమ్మ బిడ్డనుదిన్న కుక్క. డాక్టరు కుక్క ఆయనతోపాటే హాస్పటల్లోకి వొచ్చింది.

మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు, గోరుచుట్టుపై రోకటిపోటు పడ్డట్టు. బాధపడుతున్న పోలమ్మకు పిడుపులోనే భలున తెల్లవారింది. ఈ విషయం ఆ టవునంతా మెరుపులా అలముకొంది. "ఎంత ఘోరం"అన్నారు కొందరు. "అన్యాయం" అన్నారు యింకొందరు. ఏవేవో అనుకున్నారు విన్న వాళ్ళందరూ. చివరకు పేపర్లోగూడా పడ్డది ఈ వార్త. "దీనిపై న్యాయవిచారణ జరుపుతాము" అన్నారు అధికార్లు. "యిలాంటివి మరెన్నటికీ జరక్కుండా చూడాలి." అని పెద్ద పెద్దవాళ్ళు పెద్ద పెద్ద వుపన్యాసాలుగూడా చేశారు. ఎవరెన్నన్నా "నా బిడ్డని చూపమన్న" పోలమ్మకెవరు సమాధానం చెప్పగల్గారు? చచ్చిపోయిన ఆ బిడ్డను ఎవరు బ్రతికించగలారు?

హాస్పటల్ అధికార్లంతా కూడబలుక్కున్నారు. "దీని ఫలితం ఎవరికో ఒకరికి తప్పే మార్గంలేదు" అని అనుకొన్నారు. విజయం అందరితో మంతనాలు జరిపింది. తన శక్తినంతా కేంద్రీకరించింది. చివరకు తన వరకు విజయం సాధించగలిగింది విజయం. ఆమెపేరు "విజయం"గా సార్థకం చేసుకుంది.

అధికార్లు విచారణ జరిపారు. ఆ రోజున డ్యూటీలోలేని కమలమీద నేరం మోపబడ్డది. ఆ రోజు డాక్టరువద్ద డ్యూటీలో వున్నది విజయం. ఈ విషయం ఎవరికి తెలుసు? దీనికిగూడా ఒక కథ వుంది. కమల నిప్పులాంటి మనిషి. ఒకనాడు ఆ డాక్టరే డ్యూటీలో వుండగా కమలచెయ్యి పట్టుకున్నాడు. విదిలించికొట్టిన కమల డాక్టరు పరువు బజార్న పెట్టించట. తన పరువు బజారుకెక్కిందన్న పగతో డాక్టరు పాములా పొంచేసుకొని వున్నాడు. అదను దొరికింది. కమలను కాటు వేశాడు. విజయానికి సాయపడ్డాడు. నిజమేందో కమలకు తెలుసు. విజయంకూ, డాక్టరుకూ యింకా కొందరికి మాత్రమే తెలుసు.

"నీవు అజాగ్రత్తగా వున్న కారణంగా నిన్ను ఉద్యోగంనుండి తీసివేస్తున్నాము" అన్న తాకీదుతో కమలను సత్కరించటం జరిగింది.

నిజం తెలిసిన కమల నిలువునా కృంగిపోయింది. ఇందులో ఎవర్నీ సాయం గోరలేదు. జరిగిన న్యాయానికి, ధర్మానికి ఒకసారిగట్టిగా నిట్టూర్చింది. నిజం నిరసిస్తున్నందుకు బాధ పడ్డదేగాని, తన ఉద్యోగం పోయినందుకేమీ అనుకోలేదు. న్యాయాధికార్లకు, జరిగిన న్యాయానికీ, హాస్పటల్‌కు హాస్పటల్ అధికార్లకు ఒక్క నమస్కారంచేసి ఎత్తినతల దించకుండా హాస్పటల్ గేటు దాటింది కమల.

తనతోపాటు కార్లో కాన్పుకు వచ్చిన శ్రీమంతురాలు, పట్టూ డబ్బూ పంచిపెట్టి పిల్లాణ్ణెత్తుకొని మళ్ళీ కార్లో వెళ్ళటంచూచిన పోలమ్మ, ఈర్ష్య పడలేదుగాని, చీరె చెరగుతో కళ్ళొత్తుకొంటూ గేటు దాటింది.

మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము. నిరోగమయిన శరీరము ఆనంద నిలయము. వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము-వాటితో పోరాడి గెల్చుటకు

అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు : మారుటేరు, ప.గో. జిల్లా, (ఆం.ప్ర)

వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు.